శ్రీ మహాగణాధిపతయే నమః

వేదో ఖిలోధర్మమూలమ్

సర్వంవేదాత్ప్రసిద్ధ్యతి



శ్రీశంకరప్రసీద



శ్రీదత్తాత్రేయోరక్షతు



శ్రీవేదమాత్రేనమః

# శ్రీ దత్తాత్రేయ వేద విద్యా గురుకులమ్ (రి)

## రాజమహేంద్రవరమ్ వారి

# రజతోత్సవ శుభాహ్వానము

## (25 వ వార్షిక మహోత్సవములు)

కార్యక్రమ స్థలము

## శ్రీ దత్తాత్రేయ వేద విద్యా గురుకులమ్

వేద గోదావరీమార్గ్, సీతారామ అగ్రహారము,
కొంతమూరు, రాజమహేంద్రవరమ్ - 533102

Cell : 9494949120, 9849014404, 9049045678
www.dattatreyavedagurukulam.org
email : sdvvgurukulam@gmail.com

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర
కార్తిక బహుళ విదియా,
శుక్రవారం (7-11-2025) నుండి ద్వాదశీ,
ఆదివారం (16-11-2025) వరకూ

**గురుకుల రజతోత్సవములను పురస్కరించుకొని**
**(25వ వార్షికోత్సవములు)**

సమస్త దేవతాప్రీతి కొరకు, దాతల క్షేమమునకు
పరస్పర విద్వేషములు లేకుండా
ప్రాణులంతా సుహృద్భావముతో ఉండుటకు,
సర్వోపద్రవ నివారణకు, సర్వక్రతుఫలప్రదమైన సంపూర్ణ
శ్రీ కృష్ణయజుర్వేద హవనాది కార్యక్రమములను
గురుకులములో చేయుటకు
శ్రీపరమేశ్వరానుగ్రహముతో సంకల్పించబడినది
గాన వేదమాత అనుగ్రహ పాత్రులైన గురుకుల ప్రోత్సహకులందరూ
విచ్చేసి కార్యక్రమములను జయప్రదము
చేయవలసినదిగా కోరుచున్నాము

ఇట్లు
కార్యవర్గ సభ్యులు
**శ్రీ దత్తాత్రేయ వేద విద్యా గురుకులమ్**

## కార్యక్రమ వివరములు

**ది. 07-11-2025 శుక్రవారం,** ఉదయం 8.30 కు గణపతి పూజ,
సంపూర్ణ కృష్ణయజుర్వేద హవన సంకల్పం, ఋత్విగ్వరణం,
దీక్షాధారణం, అగ్ని ప్రతిష్ఠాపనం, హవన ప్రారంభము

**ది. 7-11-2025 నుండి 12-11-2025 వరకు**

ప్రతి దినము ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12.00 వరకు,
మధ్యాహ్నం 2.00 నుండి 5.00 వరకు వేదహవనము,
సాయంత్రం 6.00 నుండి నీరాజనమంత్ర పుష్పములు, అష్టావధాన సేవ

## ప్రత్యేక కార్యక్రమములు

**ది. 9-11-25 ఆదివారం, ఉదయం 8.30 నుండి రాత్రి 8.00 వరకు**
(కార్తిక ఆర్ద్రానక్షత్ర పర్వదినం) శ్రీ విష్ణు, ఆదిత్య గణపతి, అంబికా సమేత
శ్రీ సాంబసదాశివ పంచాయతనమునకు ఏకాదశ వార రుద్రాభిషేకము,
లక్షబిల్వార్చనము, వేదహవనము, నీరాజనమంత్రపుష్పములు, అష్టావధానసేవ.

**ది. 13-11-2025 గురువారం ఉదయం 8.30 నుండి శ్రీ కృష్ణయజుర్వేదహవనము**
10.00 లకు మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణము, తీర్థ ప్రసాదములు

**ది. 14-11-2025 శుక్రవారం, ఉదయం 8.30 నుండి మ॥ 12.30 వరకు**
శ్రీ దత్తాత్రేయ, గాయత్రీ, శంకరభగవత్పాదమూర్తులకు విశేష
అర్చన, శ్రీ దత్తాత్రేయ యాగము, పూర్ణాహుతి
సువాసినీ స్త్రీలచే శ్రీ గౌరీ పరమేశ్వరికి లక్ష కుంకుమార్చనమ్

**ది. 15-11-2025 శనివారం ఉదయం 8.30 నుండి 12.00 వరకు**

పంచాయతన యాగము, పూర్ణాహుతి

మధ్యాహ్నం 4.00 నుండి

## గురుకుల రజతోత్సవ చతుర్వేద శాస్త్ర పండిత సభా

## ప్రత్యేక సంచిక (సావనీర్) ఆవిష్కరణము

కార్యదర్శి నివేదిక, వేదాశీర్వచనం, పండిత సత్కారం, వందన సమర్పణ.

**ది. 16-11-2025 ఆదివారం, ఉదయం 8.30 నుండి 12.00 వరకు**

హస్తాదిత్య సంయోగ మహాపర్వదినమ్

ఆవహన్తీ హోమము, పూర్ణాహుతి, అరుణపారాయణము

## సాయంత్రం 5.30 నుండి

గురుకుల వ్యవస్థాపకులు, గౌరవాధ్యక్షులు, ప్రధానాచార్యులు

"స్వాధ్యాయరత్న" "భారతాత్మ ఆదర్శ వేదాధ్యాపక"

"వేదార్థ చూడామణి" "వేదధర్మ ప్రచారమణి"

## బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి సీతారామచంద్ర ఘనపాఠీ గారి

## షష్టిపూర్తి సందర్భంగా

శ్రీ ఘనపాఠీ గారి దంపతులకు

అభినందన సత్కారము.

# కృతజ్ఞతావిష్కరణము

వేదశ్శివశ్శివోవేద : వేదాధ్యాయీ సదాశివ:। తస్మాత్సర్వప్రయత్నేన వేదాధ్యాయినమర్చయేత్॥

ద్విసహస్రాబ్ది చిహ్నముగా 2000 సంవత్సరములో అనేకమంది వేదాభిమానుల ప్రోత్సాహముతో సద్గురువులు "వేదార్థ చూడామణి" బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి సీతారామచంద్ర ఘనపాఠీ గారి మార్గదర్శనములో ప్రారంభించబడిన మన గురుకులము శ్రీశ్రీశ్రీ జగద్గురువుల అనుగ్రహము, ప్రఖ్యాత పండితుల ఆధ్యాత్మిక ప్రముఖుల అభిమానము పొందుట కేవలం పరమేశ్వరానుగ్రహమే అని తెలియజేసుకొనుచున్నాము.

మన గురుకులములో ఈ ఇరవై ఐదు సంవత్సరములలో సదాచార, సత్కర్మానుష్ఠానముతో కూడిన అధ్యయన అధ్యాపనములతో పాటుగా ప్రపంచ శాంతికి, దాతల క్షేమమునకు అనేక మంత్రానుష్ఠానములు, వైదిక కార్యక్రమములు, ఆధ్యాత్మిక ప్రముఖులచే ప్రవచనములు, వేదశాస్త్ర పండితులకు సత్కారములు అనేక వేదసభలు జరిగినవి.

విశేషించి ఈ రజతోత్సవ వత్సరంలో సంపూర్ణ ఘనపారాయణము, వేద సప్తాహము, రామాయణాది ప్రవచనములు వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమములను జయప్రదముగా నిర్వహించుకొనుట, భక్తితత్పరులైన అనేక మంది వేదాభిమానుల సంపూర్ణ సహకారమువలననే సాధ్యమగుచున్నదని సవినయముగా తెలియజేసికొనుచున్నాము.

ఈ 25 సంవత్సరములలో గురుకుల అభివృద్ధికి సహకరించిన అధ్యాపక శ్రేష్ఠులందరికీ అనేక ప్రణామములు.
మీ అందరి అభిమానము, ప్రోత్సాహము మన గురుకులమునకు ఎల్లప్పుడూ ఇదే విధముగా ఉండాలని ఆ వేదపురుషుని ప్రార్థించుచున్నాము.

ముఖ్యముగా గురుకుల ప్రారంభము నుండి 25 సంవత్సరములుగా శ్రీ ఘనపాఠీ గారు ప్రతిఫలాపేక్ష లేకుండా నిస్వార్థముగా గురుకుల నిర్వహణము, అధ్యాపనము చేయుచూ ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా అనేక మంది ఆస్తికులను వేద ధర్మానురక్తులుగా, నిత్యకర్మానుష్ఠానపరులుగా చేయుచున్నారు. శ్రీ ఘనపాఠీ గారు అనేకమంది జగద్గురువుల, ధార్మిక సంస్థల అభిమానము పొందుతూ కుటుంబ శ్రేయస్సునకు వచ్చిన అత్యద్భుత అవకాశములన్నీ పరిత్యజించి, అధ్యయన, అధ్యాపన, వైశ్వదేవ, పంచమహాయజ్ఞానుష్ఠానములతో సకుటుంబముగా నిరంతరమూ గురుకుల అభివృద్ధికై పాటుపడుతున్నందులకు అనేక కృతజ్ఞతాపూర్వక నమస్కారములు తెలియజేసుకొనుచున్నాము. వారి అభినందన సత్కారము వేదమాత ఆరాధనగా భావించి జయప్రదము చేయగోరుచున్నాము.

ధన్యవాదములతో....

**కార్యవర్గ సభ్యులు**

**గమనిక**

**ది. 9-11-2025 ఆదివారం** సాయంత్రం 4 గం॥లకు
గురుకుల కార్యవర్గ సభ్యులు, గురుకుల సేవాసమితి (సర్వీస్ కమిటీ) మరియు
శాశ్వత సభ్యుల సమావేశము
ఆర్థిక పరిస్థితి నివేదనము, గురుకుల అభివృద్ధిని గూర్చి చర్చించుట

**విరాళములు పంపువారు :**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,**

**అకౌంట్ నెంబరు : 39966503622,**

**IFSC : SBIN0021806**

విరాళములు ఇచ్చినవారు తప్పక రసీదులు పొందగలరు.

గురుకులమును విశేషముగా ప్రోత్సహించుచున్న
శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములు మరియు
శ్రీ కొండా ఇందిరా రామనాథరావు సేవా సమితి
శ్రీ రాచకొండ, తెన్నేటి వేదసేవా సంస్థ వంటి
ఆధ్యాత్మిక సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు

గురుకులమునకు స్వయంగా సహకరించుటయే గాక
బంధుమిత్రులతో చెప్పి
ప్రోత్సహించుచున్న వారందరికీ కృతజ్ఞతలు

**9049045678**

Donations Exempt from incometax U/S 80G of the Income - tax Act, 1961.

గోబ్రాహ్మణేభ్యశ్శుభమస్తు నిత్యం లోకాస్సమస్తాస్సుఖినోభవంతు

